వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 16-05-2026

అటవీశాఖలో దడపుట్టిస్తున్న తునికాకు

# బోనస్ బాగోతం..!

- తాడ్వాయి, పస్రా, ఏటూరు నాగారం రేంజ్‌లలో అనుమానాలు
- కూలీలకు ఇవ్వాల్సిన బోనస్ డబ్బులపై అవకతవకల పై ఆరోపణలు

4







# నిషా నిడలో మధిర..

## బెల్ట్ షాపులు నిర్మూలన ఏక్కడ..?

- విచ్చల విడిగా పరిమితికి మించి బెల్ట్ షాపులు
- వైన్స్ వద్ద ఎమ్మార్పీ ధర కంటే అధిక విక్రయాలు కొనసాగింపు
- పైగా సమయ పాలన పాటించని నిర్వాహకులు
- వేకువ జామున 4 నుండి మద్యం విక్రయాలు

2

- నిద్రావస్థలో ఎక్సైజ్ శాఖ అధికారులు ?
- అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు!

బెల్ట్ షాపులను క్లోజ్ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి విధితమే. కానీ ఆ హమి వాగ్దానాలకే పరిమిత మైందని ఆచరణలోకి సాధ్యం కాలేదని పలు పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, మద్యాన్ని వైన్స్ ల ద్వారా చట్టబద్ధంగా ప్రభుత్వమే అమ్ముతుంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నియంత్రణలో నడుస్తాయి. అయితే నియోజకవర్గ కేంద్రమైన మధిర టౌన్ తో పాటు మండలం కేంద్రంలోని అన్ని గ్రామాల వ్యాప్తంగా బెల్ట్ షాపులు విచ్చల విడిగా అనధికారిక మద్యం కేంద్రాలుగా గ్రామాల్లో వెలిశాయి. వీటితో పల్లెల్లో మద్యం ఏరులై పారుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు,ఇప్పుడు మందు దొరకని పల్లెలు అంటూ లేవు. నిబంధనలకు విరుద్ధంగా వెలసిన బెల్టు షాపులు ప్రజల్ని మద్యానికి బానిసను చేస్తున్నాయి.

మధిర,మే15,(డీడీ9 వార్త):

అపరిశుభ్రతపై అధికారుల ఆగ్రహం..

# నమూనాల సేకరణ

భద్రాచలంలో హోటళ్లు, బిర్యానీ పాయింట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడులు



4



## పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీలో కడియం కావ్యకు స్థానం

కమిటీలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం

3

# ఆరు లక్షల విలువ గల గంజాయి స్వాధీనం



- రామగుండం సీఐ కృష్ణకుమార్,ఎస్సై ఉదయ్ కిరణ్.
- గంజాయిని స్వాధీనం చేసుకున్న సి ఐ, ఎస్ ఐ లని అభినందించిన- పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి.

3



# నిషా నీడలో మధిర..

## బెల్ట్ షాపులు నిర్మూలన ఏక్కడ..?

- విచ్చల విడిగా పరిమితికి మించి బెల్ట్ షాపులు
- వైన్స్ వద్ద ఎమ్మార్పీ ధర కంటే అధిక విక్రయాలు కొనసాగింపు
- పైగా సమయ పాలన పాటించని నిర్వాహకులు
- వేకువ జామున 4 నుండి మద్యం విక్రయాలు

- నిద్రావస్థలో ఎక్సైజ్ శాఖ అధికారులు ?
- అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు!

**బెల్ట్ షాపులను క్లోజ్ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి విధితమే. కానీ ఆ హమి వాగ్దానాలకే పరిమిత మైందని ఆచరణలోకి సాధ్యం కాలేదని పలు పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, మద్యాన్ని వైన్స్ ల ద్వారా చట్టబద్ధంగా ప్రభుత్వమే అమ్ముతుంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నియంత్రణలో నడుస్తాయి. అయితే నియోజకవర్గ కేంద్రమైన మధిర టౌన్ తో పాటు మండలం కేంద్రంలోని అన్ని గ్రామాల వ్యాప్తంగా బెల్ట్ షాపులు విచ్చల విడిగా అనధికారిక మద్యం కేంద్రాలుగా గ్రామాల్లో వెలిశాయి. వీటితో పల్లెల్లో మద్యం ఏరులై పారుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు,ఇప్పుడు మందు దొరకని పల్లెలు అంటూ లేవు. నిబంధనలకు విరుద్ధంగా వెలసిన బెల్టు షాపులు ప్రజల్ని మద్యానికి బానిసను చేస్తున్నాయి.**

**మధిర,మే15,(డీడీ9 వార్త):**

చిన్న చిన్న గ్రామాలలో పరిమితికి మించి ఒక్కొక్క గ్రామంలో 10నుంచి 20 వరకు బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి.ఇందులో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. గ్రామాల్లో సమయ పాలన పాటించకుండా వేకువ జామున 4గంటల నుండీ 12 గంటల వరకు కూడా బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి.దీంతో గ్రామాల్లో ఎంతో మంది తాగుడుకు బానిసై జీవితాలు చిన్నబిన్నం చేసుకున్న సంఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయి. మత్తుకు బానిసై ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలు రోడ్డున పడ్డ ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. ముఖ్యంగా యువతపై ఇవి తీవ్ర ప్రభావం చూపాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధిపాలవుతున్నాయి.కల్తీ మద్యం దందా కూడా జోరుగా సాగుతోంది. మారో వైపు యువత తాగుడుకు బానిసై అనేక నేరాలకు పాల్పడుతున్నారు. కొందరు బెల్ట్ షాపు నిర్వాహకులు ఆయా పార్టీల అండదండలతో మమ్మల్ని ఎవ్వడ్రా ఆపేది అంటూ విర్రవీగుతూన్నారు.ప్రజల ప్రాణాలు పోతే మాకేంటి డబ్బే ముఖ్యం అంటున్నారు.మహిళలు ప్రజాసంఘాలు మద్యం బెల్ట్ షాపులను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ,గ్ఏకంగా వైన్ షాప్ ల వద్ద పరిమిట్ రూములు ఏర్పాటు చేయడం తోపాటు,కుప్పల కుప్పలుగా బెల్ట్ దుకాణాల దర్శనమిస్తున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం తమకు ఏమీ పట్టనట్టు నిద్ర వస్తాలో ఉన్నట్లు నటిస్తున్నారు.ఇదిలా ఉండగా అధికారులు తీరుపై కొంతమంది అనుమానాలు సైతం వ్యక్తం చేయడం గమనార్హం..ఇప్పటికైన నియజకవర్గ కేంద్రం లో ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని బెల్ట్ షాప్ లపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ పూర్తి స్థాయిలో పర్యవేక్షించి బెల్ట్ షాపులకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు తమ వేదనను వ్యక్త పరుస్తూన్నారు...






# ఆరు లక్షల విలువ గల గంజాయిని స్వాధీనం

- రామగుండం సీఐ కృష్ణకుమార్,ఎస్సై ఉదయ్ కిరణ్.
- గంజాయిని స్వాధీనం చేసుకున్న సి ఐ, ఎస్ ఐ లని అభినందించిన-పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి.



**డిడి9వార్త / పెద్దపల్లి మే 16:**
పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం పోలీసు వారు రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణకుమార్,ఎస్ఐ ఉదయ్ కిరణ్ సుమారు 6 లక్షల విలువ గల గంజాయిని బాధితుల నుండి పట్టుకోవడం జరిగింది. సందర్భంగా ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశా రాష్ట్రం నుండి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్నారనే సమాచారంతో ఎన్టీపీసీ మెటీరియల్ గేట్ దగ్గర్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుపు రంగు మారుతి సుజుకి సెలెరియో వి ఎక్సీ ఐ కారు నెం. OD34 బి 6643 ను ఆపి తనిఖీ చేయగా కార్ డిక్కీ స్టెప్నీ మ్యాట్ క్రింది గంజాయి ప్యాకెట్లను దాచి ఉంచి దాని పై విమలు బ్యాగ్ కప్పబడి దాచిపెట్టిన 12 కిలోల గంజాయి గుర్తించారు. అనంతరం నిందితులను విచారించగా ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుండి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు అంగీకరించారు. నిందితుల వివరాలు

రాజేష్ కుమార్ నాయక్ (35సం), బలిమెల గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం ,ఎస్ కె బషీర్ (34సం), బలిమెల గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,చైతన్య మాడి (41సం), తేంతులిగూడ గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,గౌతమ్ రాయ్ (28సం), ఎంవి 123 గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం ,సిద్ధార్థ రంజన్ దాస్ (34సం), బలిమెల గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,సీజ్ చేసిన వస్తువులు 12 కిలోల గంజాయి, మారుతి సుజుకి సెలెరియో విఐక్స్ఐ కారు నెం. OD34 B 6643, 3మొబైల్ ఫోన్ లు ఈ కేసులో గంజాయి ని పై వ్యక్తులకు వెంకటి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూపాయలు .6,00,000/లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.గంజాయి అక్రమ రవాణాను అడ్డుకొని, ప్రతిభ కనబరచి నిందితులను పట్టుకున్న రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణ కుమార్, ఎన్టిపిసి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. ఉదయ్ కిరణ్,పోలీస్ సిబ్బందిని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించి అక్రమ రవాణాపై కట్టడి చర్యలు చేపట్టాలనిపెద్దపల్లి డీసీపీ బి.రాంరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ బి. రాంరెడ్డి,ఏసీపీ మడత రమేష్, సీఐ కృష్ణ కుమార్,ఎస్సై ఉదయ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

- ప్రారంభించిన- పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి.



**డిడి9వార్త / పెద్దపల్లి మే 16:**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టీ టీ ఎస్ అంతర్గం గ్రామం లో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను పెద్దపల్లి డి సి పి బి రామ్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. అలాగే అంతర్గాం సర్పంచ్ అంగోత్ రవికుమార్ నాయక్ ,గోలివాడ సర్పంచ్ చంద్రా రెడ్డి,ఎల్లంపల్లి సర్పంచ్ అరుముల్లా మల్లేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్రికెట్ పోటీలు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చిన డీసీపీ రాంరెడ్డి మాట్లాడుతూ యువకులు శారీరకంగా,మానసికంగాఎదుగుదలకు,మత్తు పదార్థాలకు, చేదుఅలవాట్లకు బానిసకాకుండా ఉండాలంటే ఇలాంటి క్రీడల ద్వారా ఇలాంటి చెడు అలవాట్లను దూరం చేసుకొని మంచి అలవాట్లను అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉంటారని ఈ పోటీలను ప్రారంభించటం జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు డీసీపీ బి రాంరెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిపి రామ్ రెడ్డి , ఏసిపి మడత రమేష్ , సిఐ కృష్ణ , ఎస్సై వెంకటస్వామి, మాజీ ఎంపిపి ఉరిమెట్ల రాజలింగం హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలోపెద్దపల్లి డీసీపీ బి రాంరెడ్డి, ఏసీపీ మడత రమేష్, సీఐ కృష్ణ కుమార్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ మిత్ర బృందం, అంతర్గాం మండల ప్రజలు , యువకులు ,గ్రామ పెద్దలు,తాజా మాజీ సర్పంచులు, యువజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరులో 108 వాహన సదుపాయం కల్పించాలి

- DYFI ములుగు జిల్లా నాయకుల డిమాండ్

**వాజేడు, మే 15 (డిడి9 వార్త):**
ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని DYFI (భారత ప్రజాతంత్ర యువజన సమైక్య) ములుగు జిల్లా కార్యదర్శి సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి సమస్యలను పరిశీలించి ప్రభుత్వాన్ని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సమయానికి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రత్యేకంగా 108 వాహన సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంతంలో ఎక్కువగా నిరుపేద కుటుంబాలు నివసిస్తున్నందున ప్రభుత్వ ఆరోగ్య సేవలు మరింత



బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో మృతి చెందిన వారి మృతదేహాలను స్వగ్రామాలకు తరలించేందుకు ప్రత్యేక వాహన సదుపాయం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి నివాస భవనాలు నిర్మిస్తే 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని DYFI ములుగు జిల్లా కార్యదర్శి బలుసుపాటి నరేష్ డిమాండ్ చేశారు.

## పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీలో కడియం కావ్యకు స్థానం

**జనగాం మే 15(డిడి 9వార్త ) బ్యూరో**
పార్లమెంటరీ మహిళా సాధికారత స్థాయి కమిటీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సభ్యురాలిగా నియమితులయ్యారు. మహిళల భద్రత, సాధికారత, ఆర్థిక స్వావలంబన వంటి అంశాలపై ఈ కమిటీ కేంద్రానికి కీలక సూచనలు చేయనుంది. కమిటీలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.



## సూపర్వైజర్ ఎనుములేటర్స్ నియామకాలపై TPTF ఆగ్రహం

**పాలకుర్తి మే 15(డిడి 9 వార్త)**
జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో TPTF మండల అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూపర్వైజర్ ఎనుములేటర్స్ నియామక విధానం సరైన పద్ధతిలో లేదని విమర్శించారు అదే గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ వారిని నియమించకుండా ఇతర గ్రామాల ఉపాధ్యాయులను సూపర్వైజర్లు, ఎనుములేటర్స్‌గా నియమించడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు గ్రామ ప్రజలతో పరిచయం లేకపోవడం కారణంగా వివరాలు సేకరించే సమయంలో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు స్థానిక ఉపాధ్యాయులను నియమిస్తే గ్రామ ప్రజలతో అనుబంధం ఉండటంతో కార్యక్రమాన్ని సులభంగా మరియు విజయవంతంగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు అధికారులు ఉపాధ్యాయుల ఇబ్బందులను పట్టించుకోకుండా ఒక గ్రామ ఉపాధ్యాయులను మరో గ్రామానికి నియమించడం సరైంది కాదని, ఈ నియామకాల విధానంపై TPTF పాలకుర్తి మండల అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు



## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సివిల్ సప్లై డి టి శివకుమార్..

- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.

**మణుగూరు.మే 15 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని రామానుజవరం, మరియు మణుగూరు లోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్ శుక్రవారం నాడు క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అక్కడ సిబ్బందికి సూచనలు అందజేశారు. అదేవిధంగా మణుగూరు పట్టణంలోని పలు హోటల్స్ టిఫిన్ బండ్లను పరిశీలించారు. ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో అక్రమంగా నిలువ ఉంచిన ఆరు గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. హోటల్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లకు బదులు నార్మల్ సిలిండర్లు వాడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వంట గ్యాస్ సిలిండర్లను ఎవరైనా వ్యాపారాలకు వాడినా, అక్రమంగా నిలువ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.



# అటవీశాఖలో దడపుట్టిస్తున్న తునికాకు బోనస్ బాగోతం..!



## భద్రాచలంలో హోటళ్లు, బిర్యానీ పాయింట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడులు

- **అపరిశుభ్రతపై అధికారుల ఆగ్రహం.. నమూనాల సేకరణ**

**భద్రాచలం, మే 15 డిడి9 వార్త**

భద్రాచలంలో పలు హోటళ్లు, బిర్యానీ పాయింట్లలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. ఈ తనిఖీలలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంటశాలల నిర్వహణ, నిల్వ విధానాలు, లైసెన్సుల అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. తనిఖీల సందర్భంగా కొన్ని హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలు సరైన లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, సంబంధిత యాజమాన్యాలకు ఒక వారం గడువులోగా లైసెన్సులు పొందాలని సూచించారు. అలాగే హోటల్ ప్రాంగణాలు, వంటశాలలు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. పరిశుభ్రత లోపాలు గుర్తించిన హోటళ్లకు ఒక వారం గడువు ఇచ్చినట్లు, అనంతరం మళ్లీ తనిఖీలు నిర్వహించి పరిస్థితులను సమీక్షిస్తామని ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో భాగంగా అధికారులు 3 యాక్ట్ నమూనాలు, 9 సర్వైలెన్స్ నమూనాలు సేకరించి ప్రయోగశాలకు విశ్లేషణ నిమిత్తం పంపించినట్లు తెలిపారు. నివేదికలు వచ్చిన అనంతరం తదుపరి చర్యలు చేపడతామని అన్నారు . ప్రజలకు నాణ్యమైన, సురక్షిత ఆహారం అందించడమే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు.



## మంత్రి తుమ్మల గారిని సన్మానించిన దమ్మపేట, అశ్వరావుపేట నాయకులు..

**అశ్వరావుపేట:మే 15 (డిడి 9వార్త)**

దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో మంత్రి గారి క్యాంప్ ఆఫీసు లో ఈ రోజు ఉదయం మొట్టమొదటిసారి మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి 40 వసంతాలు పూర్తి చేసుకున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారినీ పలువురు కలుసుకొని తమ శుభాకాంక్షలు తెలిపారు.
40 సంవత్సరాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా లో తుమ్మల గారు చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి కి ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు కలగజేయాలని, భవిష్యత్తులో మరింత ప్రజా సేవ చేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి తుమ్మలను కలిసిన వారిలో తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, అచ్యుతరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు కె.వి సత్యనారాయణ కాసాని నాగ ప్రసాదు, ఎర్ర వసంత రావు బొల్లికొండ ప్రభాకర్ తో పాటు నిర్మల పుల్లారావు, కాకా సత్యం, నార్లపాటి రాజశేఖర్, సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, తదితరులు పార్టీనాయకులు పాల్గొన్నారు.

- **తాడ్వాయి, పస్రా, ఏటూరునాగారం రేంజ్‌లలో అనుమానాలు**
- **కూలీలకు ఇవ్వాల్సిన బోనస్ డబ్బులపై అవకతవకల పై ఆరోపణలు**
- **గిరిజన సంఘాలు, సీపీఎం నాయకుల ఆందోళనలు**
- **"రేంజర్లు అందుబాటులో లేరు" అంటూ తప్పించుకుంటున్న అధికారులు**
- **ఉన్నతాధికారులకు చేరిన ఫిర్యాదులు**
- **ఐదు రేంజ్ అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం**



**ఏటూరునాగారం క్రైం, డీడీ9 వార్త, మే 14:**

తునికాకు కూలీలకు ప్రభుత్వం అందించాల్సిన బోనస్ డబ్బుల విషయంలో భారీ అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు అటవీశాఖలో కలకలం రేపుతున్నాయి. తాడ్వాయి, పస్రా, చెన్నబోయినపల్లి, ఏటూరునాగారం సహా ఐదు రేంజ్ పరిధిలో తునికాకు బోనస్ నిధుల పంపిణీలో అవకతవకలు జరిగినట్లు గిరిజన సంఘాలు, సీపీఎం నాయకులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

కూలీలు అడవుల్లో కాయకష్టం చేసి తునికాకు కోసినా, వారికి రావాల్సిన బోనస్ డబ్బులు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి బోనస్ నిధులు ఇప్పటికే రేంజ్ కార్యాలయాలకు చేరినట్లు సమాచారం వెలుగులోకి రావడంతో కూలీలు ఆందోళనకు దిగారు. పస్రా, తాడ్వాయి, ఏటూరునాగారం రేంజ్ కార్యాలయాల ఎదుట గిరిజన సంఘాలు, సీపీఎం నాయకులతో కలిసి కూలీలు నిరసనలు చేపట్టారు.

ఈ వ్యవహారంపై ప్రశ్నించగా రేంజర్లు అందుబాటులో లేరని కింది స్థాయి అధికారులు చెప్పడంతో అనుమానాలు మరింత పెరిగాయి. తునికాకు బోనస్ పంపిణీలో అవినీతి జరిగిందని కొందరు నేరుగా అటవీ శాఖ కన్జర్వేటర్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఫిర్యాదుల నేపథ్యంలో గుట్టుచప్పుడు కాకుండా విచారణ జరిపిన ఉన్నతాధికారులు అసలు విషయాలను వెలికితీసినట్లు సమాచారం.

ఐదు రేంజ్‌లలో బోనస్ నిధుల వ్యవహారంలో అంతర్గత కుమ్మక్కు జరిగిందని, కూలీలకు చేరాల్సిన డబ్బులను కొందరు అధికారులు కాజేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విచారణలో కొన్ని కీలక అంశాలు బయట పడటంతో సంబంధిత రేంజ్ అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. నోటీసులకు సమాధానం ఇవ్వకపోతే డబ్బుల రికవరీతో పాటు కఠిన చర్యలు తప్పవని కన్జర్వేటర్ హెచ్చరించినట్లు సమాచారం.

గిరిజన సంఘాలు, సీపీఎం నాయకుల ఫిర్యాదుతో ఈ అవినీతి వ్యవహారం బయటపడిందని స్థానికులు చెబుతున్నారు. "తీగ లాగితే డొంక కదిలినట్టు" తునికాకు బోనస్ కుంభకోణం అసలు రూపం బయటపడుతోందని వ్యాఖ్యానిస్తున్నారు. కూలీల పొట్టకొట్టి లక్షల రూపాయలు కాజేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గిరిజన గ్రామాల్లో తునికాకు కోత ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ఒక్కో కుటుంబానికి ₹10 వేల నుంచి ₹70 వేల వరకు, కొన్నిచోట్ల లక్ష రూపాయల వరకు బోనస్ వచ్చే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. అయితే తునికాకు కోయని వ్యక్తుల ఖాతాల్లో కూడా డబ్బులు జమయ్యాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

తాడ్వాయి మండలం వీరాపురంలో రెండేళ్ల క్రితం తునికాకు కోయని వ్యక్తికి లక్ష రూపాయలు వచ్చినట్లు ఫోన్ సందేశం రావడంతో గ్రామంలో చర్చనీయాంశమైందని చెబుతున్నారు. అలాగే తాడ్వాయి సమీపంలోని ఒక గ్రామంలో ఒకే ఇంట్లో ఇద్దరి ఖాతాల్లో బోనస్ జమ అయినప్పటికీ వారు తునికాకు పనులకు వెళ్లలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇదంతా అటవీశాఖ అధికారుల అవినీతి బాగోతమేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గిరిజన కూలీలకు రావాల్సిన ప్రతి రూపాయి తిరిగి చెల్లించేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఉపాధి హామీ చట్టం రక్షించాలి_ _ _ పనుల బంద్‌తో కార్మికుల నిరసన

**పాలకుర్తి మే 15(డిడి 9 వార్త)**

జనగామ జిల్లా పాలకుర్తి మండలలోని గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరుతూ ఉపాధి హామీ కార్మికులు శుక్రవారం నిరసన చేపట్టారు ఉపాధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు పని ప్రదేశాల్లో ప్రథమ చికిత్స మంచినీటి సరఫరా నీడ వసతి వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు పాత విధానంలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన పనుల బంద్‌లో భాగంగా జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని బొమ్మెర, పాలకుర్తి, మంచుప్పుల తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పనులను నిలిపివేశారు కొత్త చట్టంలోని లోపాలను వివరిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభు



త్వం భవిష్యత్తులో ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే ప్రమాదం ఉందని కార్మికులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమసత్యం, మండల అధ్యక్షుడు కాకర్ల బాబు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యా వారోత్సవాలు

**భద్రాచలం, మే 15 , డిడి9 వార్త**

భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యా వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్‌మిల్టన్, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్‌లు మాట్లాడుతూ విద్యా వారోత్సవాల్లో భాగంగా ఈ రోజున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, విద్యార్థులు కూచిపూడి నృత్యంతో అలరించారని అన్నారు. అలాగే బీ జెడ్ సి ఫస్ట్ ఇయర్ నందిని దేశభక్తి గీతం , కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్




సుబ్బరాజు ఏకపాత్రాభినయంతో ఆహుతులను ఆనందపరిచారని అన్నారు. అనంతరం గ్రంథాలయ ఉత్సవాలలో భాగంగా భద్రాచలం గ్రంథాలయం అధికారి జానీ పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయం యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు తెలియజేసిన అనంతరం విద్యార్థులకు మెమొంటోలు బహూకరించటం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందూరి రాంబాబు, కళాశాల అధ్యాపక అధ్యాప కేతర బృందం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# కాంబోజ చెరువును కాపాడిన ఇద్దరు అధికారులు..!

- వర్షంలో తడుస్తూ రైతులతో కలిసి సేవలు
- ఇసుక బస్తాలతో నీరు వృథా కాకుండా అడ్డుకట్ట
- తహశీల్దార్ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్ రెడ్డిపై ప్రశంసలు
- అర్ధరాత్రి దాకా చెరువు వద్దే ఉండి పర్యవేక్షణ
- "ఆ రోజు అధికారులు రాకపోతే నీరు మొత్తం పోయేది" – రైతులు
- పంటలను కాపాడిన అధికారుల సేవలకు మండల ప్రజల అభినందనలు
- జిల్లావ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న అధికారులు

ఏటూరునాగారం క్రైం, డీడీ9 వార్త, మే 15

కాంబోజ చెరువు ప్రమాద స్థితిలో ఉన్న సమయంలో తహశీల్దార్ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చూపిన సేవాభావం మండల ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. గత వర్షాకాలంలో చెరువు తూము ద్వారా భారీగా నీరు వృథాగా వెళ్లిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పంటలకు అవసరమైన నీరు కోల్పోతామనే భయంతో గ్రామస్తులు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.

విషయం తెలుసుకున్న వెంటనే తహశీల్దార్ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి చెరువును సందర్శించారు. ఆ సమయంలో కుండపోత వర్షం కురుస్తున్నప్పటికీ అధికారులు వెనక్కి తగ్గకుండా రైతులతో కలిసి సేవలందించారు. ఇసుక బస్తాలను నింపించి తూము వద్ద ఏర్పాటు చేసి నీరు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో భారీగా నీరు వృథా కావడం నిలిచిపోయింది.

సాయంత్రం నుంచీ అర్ధరాత్రి దాకా అధికారులు అక్కడే ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు. చెరువును కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసిన ఆ ఇద్దరు అధికారుల సేవలను రైతులు గుర్తుచేసుకుంటున్నారు. ఆ రాత్రి విధులు ముగిసిన తర్వాత కూడా వారు కార్యాలయంలోనే విశ్రాంతి తీసుకున్నారని స్థానికులు తెలిపారు.

"ఆ రోజు ఆ ఇద్దరు అధికారులు రాకపోయి ఉంటే చెరువు నీరు మొత్తం వృథా అయిపోయేది. పంటలు ఎండిపోయేవి" అని రైతులు భావోద్వేగంతో చెబుతున్నారు. మండల ప్రజలు మాత్రమే కాకుండా జిల్లావ్యాప్తంగా కూడా తహశీల్దార్ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్ రెడ్డిపై ప్రశంసలు కురిశాయి.

అయితే ఈసారి వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ చెరువు తూము, మత్తడి కాలువలకు మరమ్మత్తులు చేపట్టలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వర్షం పడినప్పుడూ చెరువు పరిస్థితి ఏమవుతుందోనని ఆకాశం వైపు చూస్తూ ఆందోళన చెందుతున్నామని చెబుతున్నారు.

నర్సింగాపురం, కామారం, ఇందిరానగర్ ప్రాంతాల రైతులు మంత్రి సీతక్క స్పందించి చెరువు తూము, మత్తడి కాలువలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు. ఇప్పటికీ కాంబోజ చెరువును పట్టించుకునే నాథుడు లేదని రైతులు వాపోతున్నారు. ప్రజాపాలన కార్యక్రమాల్లో కూడా చెరువు సమస్యను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని మండల అభివృద్ధి అధికారులను కోరుతున్నారు.



# 132 కె వి సబ్ స్టేషన్ నందు ఉద్యోగుల ఇన్, ఔట్ మస్టర్ నమోదు కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి..

మణుగూరు.మే 15 (డి డి 9వార్త)

మణుగూరు సింగరేణి ఏరియా 132 కె వి పవర్ సబ్ స్టేషన్ నందు మస్టర్ నమోదు లో కార్మికులు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ ఏరియా ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్ కు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు శుక్రవారం నాడు వినతిపత్రాన్ని స్థానిక జి యం కార్యాలయంలో అందచేశారు. 132 కె వి సబ్ స్టేషన్ లో పని చేసే ఉద్యోగులు డి వై ఎస్ ఈ, పర్యవేక్షణలో మస్టర్ నమోదు చేసుకొని విధులకు హాజరైన తర్వాత సంబంధిత సూపర్ వైజర్ ఉద్యోగుల హాజరు ను బి రిజిస్టర్ నందు నమోదు చేసి హాజరు పట్టికను ఏరియా వర్క్ షాప్ వారికి మెయిల్ ద్వారా పంపడం దానిని పరిశీలన చేసి ఇన్ ఔట్ మస్టర్ లు బుక్ చేసే విధానం గత 40 సంవత్సరాల పై బడి కొనసాగుతుంది. మే మాసం 2026 నుంచి 132 కెవి సబ్ స్టేషన్ లో విధులు నిర్వహించే ఉద్యోగులు ఏరియా వర్క్ షాప్ కి వెళ్లి ఇన్, ఔట్ మస్టర్ నమోదు చేసుకోవాలని సంబంధిత అధికారుల నుంచి ఆదేశాలు ఇవ్వడం వల్ల 132 కె వి సబ్ స్టేషన్ ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 132 కె వి సబ్ స్టేషన్ కు ఏరియా వర్క్ షాప్ కు సుమారు కిలో మీటర్ పైగా దూరం ఉందని అక్కడ మస్టర్ నమోదు చేసుకొని 132 కెవి సబ్ స్టేషన్ కు విధులకు హాజరు కావాలంటే ప్రాక్టికల్ గా చాలా సమస్యలు తలెత్తుతున్నాయని దాని వల్ల సంస్థ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. 132 కె వి సబ్ స్టేషన్ మణుగూరు ఏరియా మొత్తానికి విద్యుత్ సరఫరాలో గుండెకాయ లాగా పని చేస్తుందని అక్కడ విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి అత్యంత అప్రమత్తతతో పని చేయవలసి ఉంటుందని, ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్న సంస్థ ప్రగతి దెబ్బతినే ప్రమాదం లేకపోలేదని ఇలాంటి పని ప్రదేశాల్లో మస్టర్ నమోదు కేంద్రం అందుబాటులో ఉంచాలని ఆయన తెలియచేశారు. వర్క్ షాప్ నుంచి 132 కె వి సబ్ స్టేషన్ కు ఇన్, ఔట్ మస్టర్ నమోదు కోసం ఉద్యోగులు రాకపోకలు కొనసాగించడం మూలంగా దూరాభారం తో 132 కెవి సబ్ స్టేషన్ పై పర్యవేక్షణ లోపించి సంస్థకు ఆర్థిక నష్టం వచ్చే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని సాధ్య అసాధ్యాలను పరిశీలన చేసి 132 కె వి సబ్ స్టేషన్ లోనే ఉద్యోగులు ఇన్, ఔట్ మస్టర్ నమోదు ప్రక్రియ కొనసాగే విధంగా చొరవ చూపడం పై దృష్టి సారించాలని అప్పటి వరకు ఉద్యోగులకు కన్వెయన్స్ వాహనాలు ఏర్పాటు చేసి చార్జి అలవెన్స్ కట్టించాలని వినతి పత్రం అందించారు.

# ప్రజాసేవే లక్ష్యంగా పైడాకుల అశోక్ అడుగులు..

- గోవిందరావుపేట – పసరలో చలివేంద్రాల ప్రారంభం



గోవిందరావుపేట, మే 15 ( డిడి9 వార్త)

వేసవి ఎండల తీవ్రత మధ్య ప్రజల దాహార్తిని తీర్చే లక్ష్యంతో గోవిందరావుపేట మండల కేంద్రం మరియు పసర గ్రామాల్లో ఏర్పాటు చేసిన చల్లని మంచి నీటి చలివేంద్రాలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఘనంగా ప్రారంభించారు.

గోవిందరావుపేట మండల కేంద్రంలో రోని పాస్టర్ ఆధ్వర్యంలో, పసర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు భైరి అభిలాష్ తన తమ్ముడి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాలను పైడాకుల అశోక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో రైతులు, రైతు కూలీలు, ప్రయాణికులు, గ్రామస్తులు, చిరు వ్యాపారులు చల్లని నీటిని వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమాజ సేవా దృక్పథంతో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన రోని పాస్టర్ మరియు భైరి అభిలాష్‌లను ప్రత్యేకంగా అభినందిస్తూ, ప్రజాసేవలో యువత ముందుండటం అభినందనీయమన్నారు.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, పసర సర్పంచ్ భూక్య సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజన, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యల సాధన కోసం ప్రత్యేక దృష్టి....

గోవిందరావుపేట, 15 (డిడి 9 వార్త)



జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించి వారి పక్షాన సమస్యల సాధన కోసం నిరంతరం పోరాడుతానని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బత్తిని వెంకట్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన టియుడబ్ల్యూజే ఐజేయు ద్వితీయ మహాసభ కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకోగా జిల్లా ఉపాధ్యక్షులుగా బత్తిని వెంకట గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికల సహకరించిన పాత్రికేయుల మిత్రులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ సమస్యల సాధన కోసం ప్రత్యేక దృష్టిసాధిస్తానని జిల్లా కమిటీ సమన్వయంతో మంత్రి సీతక్క సహకారంతో పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని ఈసందర్భంగా ఆయన తెలిపారు.

# జనగామ కలెక్టర్ తీరుపై మంత్రి పొంగులేటికి ఫిర్యాదు

జనగామ మే 15 (డిడి 9 వార్త )బ్యూరో

హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిను కలిసిన కలెక్టర్ బాధితుల రక్షణ కమిటీ ప్రతినిధులు, జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వ్యవహార శైలిపై ఫిర్యాదు చేశారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, కార్మికులు, మీడియా ప్రతినిధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కూడా ఆంక్షల కారణంగా ప్రభావితమయ్యాయని తెలిపారు. సమస్యపై స్పందించిన మంత్రి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





## గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమం

**చర్ల, మే 15 (డిడి 9వార్త)**

చర్ల మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం చర్ల నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రంథ పాలకుడు చుక్కబొట్ల వంశీకృష్ణ ఆధ్వర్యం లో గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు గ్రంథ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో నూతనంగా సమకూర్చిన పుస్తకాలకు సంబంధించి సంఘసంస్కర్తలు, స్వాతంత్ర సమరయోధుల గాథలను, రామాయణ, మహాభారతం వంటి ఇతిహాసాలను గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రపంచ విజ్ఞానాన్ని అందించే, సంపూర్ణ జ్ఞానాన్ని ప్రసాదించే గొప్ప జ్ఞాన భాండాగారాలని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో గ్రంథాలయాలను నిర్లక్ష్యం చేయకుండా వాటిని సద్వినియోగం చేసుకోవాలని, గ్రంథాలయాలనేవి సరస్వతీ నిలయాలని, ప్రతివారు గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ రకాల పుస్తకాలు, గ్రంథాలు ఒకే చోట లభ్యమయ్యే దేవాలయం గ్రంథాలయమని, ప్రత్యక్షంగా పుస్తకాలు పటించడం వలన మనోవికాసం, మానసిక ఉల్లాసం కలుగుతాయని తెలియజేశారు. తెలుగులో ఒక ప్రసిద్ధ సూక్తి ప్రకారం "ఒక గ్రంథాలయం తెరిస్తే వందల జైళ్లు మూతపడతాయి" అని ఒక గొప్ప మహానీయుడు అన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, స్థానికులు, పాఠకులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియలో మార్పులు అవసరం: కడియం శ్రీహరి

**జనగామ మే 15(డిడి 9వార్త ) బ్యూరో**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత సరళతరం చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

హైదరాబాద్‌లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో L1, L2, L3 జాబితాల్లో లోపాలు ఉన్నాయని, ఒకే ఇంట్లో నివసిస్తున్న రెండు లేదా మూడు కుటుంబాలకు రెండో విడతలో అవకాశం కల్పించేలా నిబంధనలు సవరించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణం పూర్తయినా



ఫైనల్ బిల్లులు అందక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కోసం అసైన్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూముల్లో ఇందిరమ్మ కాలనీలు అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. దేవునూరు గుట్టల పరిసరాల్లో పట్టా రైతులు, అటవీ శాఖ మధ్య నెలకొన్న భూ వివాదాలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీల్లోనే రేషన్, పెన్షన్ సేవలు అందుబాటులోకి తేవాలని, ధాన్యం కొనుగోళ్లు, రవాణా ప్రక్రియను వేగవంతం చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కార్మిక సంక్షేమ దృష్ట్యా యాజమాన్యం నిర్వహిస్తున్న డి టైప్ చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్ ను అర్హత గల కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి..

- **ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.**

**మణుగూరు.మే 15 (డి డి 9వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి ఏరియా కార్మిక సంక్షేమంలో భాగంగా చేంజ్ ఆఫ్ క్వార్టర్(బెటర్ మెంట్) కౌన్సిలింగ్ నిర్వహించడం కోసం గడచిన నెల 03 వ తేదీన ఆసక్తి గల కార్మికుల నుంచి స్థానిక యాజమాన్యం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఆ దరఖాస్తులను పరిశీలించిన తర్వాత ఈ నెల 16 వ తేదీ శనివారం నాడు సాయంత్రం 4.30 నిమిషాలకు మణుగూరు ఏరియా MVTC కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు స్థానిక యాజమాన్య సంబంధిత అధికారులు ప్రకటన విడుదల చేశారు. చేంజ్ ఆఫ్ క్వార్టర్ కు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు సీనియారిటీ జాబితాతో పాటు ఏరియాలో ఖాళీలు గా ఉన్న ఆర్డినరీ డి, స్పెషల్ డి, టి 2 క్వార్టర్ ల జాబిత వివరాలను కూడా పొందు పరిచి ఇప్పటికె అన్ని గనులు డిపార్ట్ మెంట్ల సంబంధిత అధికారులకు సంబంధిత అధికారులు పంపించారు. ఆయా గనులు, డిపార్ట్ మెంట్ లలో చేంజ్ ఆఫ్ క్వార్టర్ ను సూచిస్తూ వేసిన నోటీస్ బోర్డుల ఆధారంగా అర్హత గల ప్రతి కార్మికుడు సకాలంలో క్వార్టర్ కౌన్సిలింగ్ కు చేరుకోవా



లని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. సీనియారిటీ జాబితాతో ఏదైనా పొరబాట్లు జరిగితే లిఖిత పూర్వకంగా ఆయా గనులు డిపార్ట్ మెంట్ ల వారికి కౌన్సిలింగ్ కు ఒక రోజు ముందుగానే ఫిర్యాదు చేసే అవకాశాన్ని యాజమాన్యం కల్పించినట్టు ఆయన తెలిపారు. క్వార్టర్ కౌన్సిలింగ్ కు దరఖాస్తు చేసుకొని కుటుంబ అవసరాల మేరకు క్వార్టర్ కౌన్సిలింగ్ కు హాజరు కాలేని పక్షంలో ఆ స్థానంలో తోటి కార్మికుడిని, గని డిపార్ట్ మెంట్ అధికారి అనుమతి సంతకంతో కూడిన పత్రం పొంది కౌన్సిలింగ్ లో పాల్గొనే అవకాశాన్ని కూడా సంబంధిత అధికారులు కల్పించారు. కార్మిక అవసరాలకు అనుగుణంగా యాజమాన్యం నిర్వహించే డి టైప్ బెటర్ మెంట్ క్వార్టర్ కౌన్సిలింగ్ ను అర్హత గల కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తోటి కార్మికులకు కూడా ఈ సమాచారాన్ని చేరవేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియ చేశారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామిని పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే ఉద్యమం తప్పదు

- **కార్మికుల పక్షాన వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుంది**
- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం**



**బోనకల్,మే15,(డీడీ9 వార్త):**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం బోనకల్ గ్రామపంచాయతీ ఆఫీస్ ఎదుట కార్మికుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కూలీల పొట్ట కొట్టే విబిజి రాంజీ బిల్లుని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ బిల్లును వెంటనే రద్దుచేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు,వ్యక్తీగత పని దినాలను ఒక ఆర్థిక సంవత్సరానికి 200 రోజులు పెంచాలని,దినసరి కూలీలకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు,వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీన జరిగే కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కూలీలకు పిలుపునిచ్చారు, అనంతరం ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు తెల్లాకుల శ్రీనివాసరావు,మండల కమిటీ సభ్యులు ఉప్పర శ్రీను,బోనకల్ గ్రామ కమిటీ కార్మికులు గద్దె రామారావు,మారుతి కృష్ణయ్య,గద్దె స్వాతి,రైతు సంఘం నాయకులు బిల్లా విశ్వనాథం,గడ్డికొప్పుల పుల్లయ్య,వ్యవసాయ కార్మికులు గుద్దేట గోపి, తిరుపతమ్మ,గంగుల నాగేశ్వరరావు,గద్దె పద్మ,గద్దె ఎలమంద, మోదుగు వెంకటేశ్వర్లు,నారపోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి.. భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

- **భద్రాచలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన**
- **బాధితురాలికి న్యాయం చేయాలని గడ్డం స్వామి డిమాండ్**



**భద్రాచలం, మే 15 డిడి9 వార్త**

మైనర్ బాలికపై జరిగిన హత్యాచారం కేసులో నిష్పక్షపాత విచారణ జరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. మైనర్ బాలికపై అకృత్యానికి ఒడిగట్టి స్వేచ్ఛగా తిరుగుతున్న బండి భగీరథను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు డి. సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో గడ్డం స్వామి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

పోలీసుల తీరుపై ఆగ్రహం:

కేంద్ర మంత్రి కుమారుడు తన కుమార్తెపై ఏడాది కాలంగా అత్యాచారానికి పాల్పడుతున్నాడని ఓ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినా, నేటికీ పోలీసులు సరైన రీతిలో స్పందించక పోవడం దారుణమని గడ్డం స్వామి విమర్శించారు. మైనర్ బాలికపై అత్యాచారం వంటి తీవ్రమైన నేరం జరిగితే, కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తెలంగాణ పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికార దుర్వినియోగం జరుగుతోంది:

"బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశవ్యాప్తంగా మహిళలు, చిన్నారులపై దాడులు పెరుగుతున్నాయి. ఇప్పుడు స్వయానా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడే ఈ దారుణానికి ఒడిగట్టడం సిగ్గుచేటు. తనకున్న రాజకీయ పలుకుబడితో బండి సంజయ్ ఈ కేసును పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో సామాన్యుడికి ఒక న్యాయం, మంత్రికి ఒక న్యాయమా?" అని ఆయన ప్రశ్నించారు.

ఉద్యమం ఉధృతం చేస్తాం:

ఈ ఘటనపై ఇప్పటికే దేశవ్యాప్తంగా సీపీఐ(ఎం), దాని అనుబంధ సంఘాలు పోరాటాలు చేస్తున్నాయని, వెంటనే భగీరథను అరెస్టు చేయని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి, నకిరేకంటి నాగరాజు, ధనకొండ రాఘవయ్య, కుంజా శ్రీనివాస్, అజయ్ కుమార్, ఫిరోజ్, ఎం.వి.ఎస్. నారాయణ, డివైఎఫ్ఐ కార్యదర్శి సతీష్ బాబు, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవీందర్, జె.ఎల్.పి. దాస్, కొర్సా రవి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో బీసీ కులాల జేఏసీ కార్యాలయం పునఃప్రారంభం

- సామాజిక న్యాయం – బీసీల ఐక్యత కోసం కొత్త దిశగా అడుగు
- పినపాక నియోజకవర్గం బీసీ కులాల జేఏసీ వర్ధిల్లాలి
- తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసి కార్యదర్శి బుర్ర సోమేశ్వర గౌడ్.



మణుగూరు.మే 15 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో బీసీ కులాల జేఏసీ కార్యాచరణకు మరింత బలం చేకూరేలా కీలక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మణుగూరులోని శ్రీశ్రీ నగర్ బోర్డు ఎదురుగా ఏర్పాటు చేసిన బీసీ కులాల జేఏసీ పినపాక నియోజకవర్గ కార్యాలయాన్ని (మే 15వ తేదీ) శుక్రవారం ఉదయం 10 గంటలకు అధికారికంగా పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానిక బీసీ సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల సభ్యుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ కార్యాలయం పునః ప్రారంభం బీసీ వర్గాల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కార్యదర్శి బుర్ర సోమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల సాధన కోసం బీసీ జేఏసీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాధాన్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి సంఘటిత శక్తి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

అలాగే బీసీ వర్గాల అభ్యున్నతికి ప్రతి నాయకుడు బాధ్యతతో ముందుకు రావాలని, యువత సామాజిక చైతన్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మణుగూరులో తిరిగి ప్రారంభమైన ఈ కార్యాలయం భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి, బీసీ హక్కుల సాధనకు కేంద్ర బిందువుగా మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బీసీ జేఏసీ నాయకులు పొదిల వీరబాబు మాట్లాడుతూ, స్థానిక స్థాయిలో బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాలయం వేదికగా పనిచేస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ప్రతి బీసీ కుటుంబం ఒక్కటిగా నిలబడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా పరంగా బీసీలు బలపడితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జీవి, బొద్దు చంద్రమౌళి, A M చారి, కుమారస్వామి, తౌడం శ్రీనివాస్, సదానందం గౌడ్, రంగు ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. బీసీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, స్థానిక స్థాయిలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు. మహిళా నాయకులు సౌజన్య, చింతపాటి విజయలక్ష్మి, స్వరూప నజీమా, బెక్కం జయమ్మ, పుష్ప తదితరులు మాట్లాడుతూ.. మహిళల సామాజిక భాగస్వామ్యం పెరగాలని, మహిళలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని అభిప్రాయపడ్డారు.

త్రిమూర్తులు మరియు ఇతర కుల సంఘాల నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొని జేఏసీ కార్యాలయం ప్రారంభాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా నాయకులు కలిసి కార్యాలయ బోర్డును ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ బీసీ ఐక్యతను చాటిచెప్పారు.

భవిష్యత్తులో ప్రజా సమస్యలపై ఉద్యమాలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ కార్యాలయం కీలక వేదిక కానుందని నాయకులు తెలిపారు. బీసీ వర్గాల హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక సమానత్వ సాధన దిశగా ఈ కార్యాలయం పనిచేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఇంధన పొదుపుకు ప్రాధాన్యం.. ఆర్టీసీ బస్సు, మెట్రోలో ప్రయాణించిన వెంకన్న

జనగామ మే 15(డిడి 9వార్త )బ్యూరో



ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఇంధన పొదుపులో భాగంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు ప్రజా రవాణాను వినియోగించారు.

స్టేషన్ ఘనపూర్ నుండి ఉప్పల్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన వెంకటేశ్వర్లు (వెంకన్న), అక్కడి నుంచి నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి మెట్రో రైలులో చేరుకున్నారు. ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు కూడా ప్రజా రవాణాను వినియోగించాలని ఆయన సూచించారు.

# రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- తప్పుడు వార్తలతో రైతుల్లో ఆందోళన సృష్టించవద్దు
- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు... ప్రభుత్వం పూర్తి స్థాయిలో పంటను కొనుగోలు చేస్తుంది

ఖమ్మం, మే 15.(డిడి9 వార్త):

ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.వివిధ దినపత్రికల్లో మే 15న శుక్రవారం రోజున మొక్కజొన్న కొనుగోలు, లిఫ్టింగ్‌లో జాప్యం జరుగుతోందంటూ ప్రచురితమైన వార్తలు అసంపూర్ణ సమాచారం ఆధారంగా ప్రచురించబడినవని జిల్లా కలెక్టర్ రిజాయిండర్ జారీ చేశారు.జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా యంత్రాంగం, టీజీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సజావుగా కొనసాగుతోందని తెలిపారు. యాసంగి సీజన్ 202526లో భారీ స్థాయిలో దిగుబడులు రావడంతో కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద లోడెడ్ వాహనాల కదలికలో తాత్కాలిక ఒత్తిడి ఏర్పడిందన్నారు. అధిక స్టాక్ నిల్వలు, పరిమిత అన్‌లోడింగ్ స్థలాల కారణంగా కొంత ఆలస్యం చోటుచేసుకున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రికార్డు



స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరిగిందని, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో కొనుగోళ్లు జరగలేదని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ గోదాములు, నిల్వ కేంద్రాలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న, వరి పంట పండించిన రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం, మొక్కజొన్న పంటకు ఎవరైనా కోతలు విధించిన లేక ఏ ఇతర సమస్య ఉన్న వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అసత్య, అసంపూర్ణ వార్తలను నమ్మవద్దని, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆ రిజాయిండర్ లో స్పష్టం చేశారు.



# బీసీల రాజ్యాధికారం సాధనే లక్ష్యం: రాఘవేంద్ర గౌడ్

జనగామ మే 15(డిడి 9 వార్త ) బ్యూరో

తెలంగాణలో త్వరలోనే బీసీ రాజ్యం స్థాపితమవుతుందని, రానున్న ఎన్నికల్లో ప్రజలు బీసీలకు పట్టం కట్టడం ఖాయమని బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఐతగోని రాఘవేంద్ర గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

శుక్రవారం రఘునాథపల్లి మండలం కోమల్ల, గోవర్ధనగిరి గ్రామాల్లో నిర్వహించిన బీసీ రాజ్యాధికార పాదయాత్రకు ప్రజలు భారీగా తరలివచ్చి మద్దతు తెలిపారు. మహిళలు తిలకం దిద్ది ఆశీర్వదించగా, యువకులు, రైతులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పల్లెల్లో పాదయాత్రకు విశేష ఆదరణ లభించింది.

ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా బీసీల జీవన పరిస్థితుల్లో పెద్ద మార్పు రాలేదన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీలు ఇంకా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ప్రజలు తమ ఓటును తమ వర్గాల అభ్యున్నతికి ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల ప్రజలంతా ఐక్యంగా నిలిస్తేనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బహుజన సమాజం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, పాదయాత్ర బృంద సభ్యులు తల్వార్ తాత, కొండ లలిత, డా. విద్యారాణి, ఐతగోని శివ, సర్వి మహేందర్, కోమల్ల గ్రామ సర్పంచ్ మల్లాల అశోక్, గోవర్ధనగిరి సర్పంచ్ తోటకూరి సదానందం ముదిరాజ్, ఉపసర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో ఇందిరమ్మ లబ్ధిదారుల సమస్యకు పరిష్కారం

- జనగామ ప్రజల ఇబ్బందులను మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే
- అధికారుల అడ్డంకులు తొలగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు



జనగామ మే 15(డిడి9 వార్త ) బ్యూరో

హైదరాబాద్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల పథకం, రెవెన్యూ వ్యవహారాల సమీక్షా సమావేశంలో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని జనగామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.జనగామ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న పేద కుటుంబాలు మట్టి, ఇసుక తరలింపులో అధికారుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సమావేశంలో ప్రస్తావించారు. ట్రాక్టర్ల ద్వారా మట్టి, ఇసుక తరలించుకుంటున్న లబ్ధిదారులపై కేసులు నమోదు చేయడం, చలాన్లు విధించడం వల్ల పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేదల ఇళ్ల నిర్మాణానికి అడ్డంకులు సృష్టించడం సరికాదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, గోదావరి, కృష్ణా నదుల నుంచి ఇసుక తెచ్చుకుని ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులపై చర్యలు తీసుకోవడం అన్యాయమని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన ప్రస్తావనపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మట్టి, ఇసుక లేదా ఇతర సామగ్రి తరలించుకునే లబ్ధిదారులపై కేసులు నమోదు చేయవద్దని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.